# గజల్ మహల్

-డా. రెంటాల శ్రీ వెంకటేశ్వర రావు.

ఒక అలజడి గుండెల్లో ఖాయం అయ్యాక
ప్రేమే అది, పరధ్యాస సాయం అయ్యాక

ప్రేమలోన పడటమంటే ఏమిటో తెలిసిందా?
కనిపించని ఒక తీయని గాయం అయ్యాక

జ్ఞాపకాలు మానని గాయాలని తెలిసిందా?
మరచిపోవడమే నీకు ధ్యేయం అయ్యాక

ఏమైనా ప్రేమ కావ్యమేనని తెలిసిందా?
ప్రతి రోజూ ఒక విషాద గేయం అయ్యాక

అచ్చమైన ప్రేమంటే ఏమిటో రెంటాలా!
తెలిసింది కదా? పరువం మాయం అయ్యాక

వక్కలంక సూర్య స్వీయ సంగీత దర్శకత్వంలో పాడిన ఈ గజల్ వినడానికి ఇక్కడ క్లిక్ చేయండి